జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 14,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8

## పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత...



**హనుమకొండ జిల్లా ప్రతినిది, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి.**

రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈవో విద్యాలత అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల జాబితా పై ఏవైన అభ్యంతరాలు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 631 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.





### ఉమ్మడి వరంగల్ జిల్లాలో

# కంకర కష్టాలు

- మూతపడ్డ స్టోన్ క్రషర్లు
- సమ్మె బాట పట్టిన స్టోన్ క్రషర్ యజమానులు
- యజమానుల సమ్మెతో కంకర సరఫరా బంద్
- సమస్యల పరిష్కారానికి మూత పెట్టిన యజమానులు
- అధికార పార్టీ ఎమ్మెల్యేలకు వినతుల సమర్పణ
- మెటీరియల్ దొరకక ఇబ్బందులు ఎదురుకుంటున్న బిల్డర్లు




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్టోన్ క్రషర్లు మూత పడ్డాయి. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని యజమానులు సమ్మె బాట పట్టారు. ఉమ్మడి జిల్లా కు చెందిన శ్రీ కాకతీయ స్టోన్ క్రషర్ వెల్ఫేర్ అసోసియేషన్ యజమానులు సంఘం ఈ మేరకు సమ్మెకు పిలుపునిచ్చింది. సమస్యల పరిష్కారం జరిగే వరకు నిరవధికంగా బంద్ చేయనున్నట్లు యజమానులు క్రషర్లను మూసి వేశారు. దీంతో మధ్యతరగతి బిల్డర్లు మెటీరియల్ కోసం ఇబ్బందులు పడుతున్నారు. కంకర దొరకక పోవటంతో సామాన్యులకు పనులు దొరకడం లేదు. మైనింగ్ పాలసీని వ్యతిరేకిస్తూ యజమానులు చేస్తున్న సమ్మె కారణంగా ఎందరో రోజువారీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక శాసన సభ్యులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు.

2 లో

## మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్తజనం

- భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం
- రాష్ట్ర ప్రజలకు,ప్రజా ప్రభుత్వానికి వన దేవతలు సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి
- మినీ మేడారం సందర్భంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

2 లో



### ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి.**

జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉండాలన్నారు.

వివరాలు 2లో..

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో కంకర కష్టాలు

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్టోన్ క్రషర్లు మూత పడ్డాయి. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని యజమానులు సమ్మె బాట పట్టారు. ఉమ్మడి జిల్లా కు చెందిన శ్రీ కాకతీయ స్టోన్ క్రషర్ వెల్ఫేర్ అసోసియేషన్ యజమానులు సంఘం ఈ మేరకు సమ్మెకు పిలుపునిచ్చింది. సమస్యల పరిష్కారం జరిగే వరకు నిరవధికంగా బంద్ చేయనున్నట్లు యజమానులు క్రషర్లను మూసి వేశారు. దీంతో మధ్యతరగతి బిల్డర్లు మెటీరియల్ కోసం ఇబ్బందులు పడుతున్నారు. కంకర దొరకక పోవటంతో సామాన్యులకు పనులు దొరకడం లేదు. మైనింగ్ పాలసీని వ్యతిరేకిస్తూ యజమానులు చేస్తున్న సమ్మె కారణంగా ఎందరో రోజువారీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక శాసన సభ్యులకు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు.

**మైనింగ్ పాలసీలో మార్పులు తెలవని డిమాండ్..**

మైనింగ్ పాలసీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆకస్మికంగా తనిఖీలు రెన్యువల్ ఫీజు పెంచడం 10 సంవత్సరములు ఇస్తున్నా రెన్యువల్ పాలసీని రెండు సంవత్సరాలకు తగ్గించడం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ యజమానులు సమ్మె బాట పట్టారు. ఈ నెల 12 వ తేదీ నుండి స్టోన్ క్రషర్లు మూతపడడంతో కంకర కష్టాలు మొదలయ్యాయి. కన్స్ట్రక్షన్ మెటీరియల్‌కు కొరత ఏర్పడి నిర్మాణ రంగం స్తంభించిపోయింది. రోడ్డు పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని భారీగా పెంచడం, కొత్త నిబంధనల పేరుతో వేధింపులకు దిగడం, దీన్ని



నిరసిస్తూ క్రషర్ల యజమానులు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రషర్లు బంద్ కావడంతో పనిచేసే వందలాది మంది కూలీలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. కంకర సరఫరా ఆగిపోయింది. దీంతో రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కంకరతోపాటు ఇతర సామగ్రి ధరల పెరుగుదలకు అనుగుణంగా తమకు చెల్లింపులు జరిపేందుకు అధికారులు ఒప్పుకుంటేనే పనులు కొనసాగిస్తామని, లేకుంటే తమకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్లు ఇప్పటికే అధికారులకు స్పష్టం చేశారు. కంకర, ఇసుక, రోబో శాండ్ ధరల పెరుగుదలతో నిర్మాణ రంగం స్తంభించింది. గతంలో 1,000 కి లభ్యమైన టన్ను ఇసుక.. ఇప్పుడు 2,500 నుంచి 3 వేల వరకు పలుకుతున్నది. మైనింగ్ పాలసీ, సీనరేజీ ఫీజు, పర్మిట్ ఫీజు, కాలుష్య నియంత్రణ మండలి, డీజీపీఎస్, ఈటీఎస్ విధానాలతో ఏర్పడిన సమస్యలతో విసిగివేసారి క్రషర్ యజమానులు సమ్మె బాట పట్టారు.

**– క్వారీ కొలత పద్ధతిలో మార్పు కావాలి..**

గతంలో, గొలుసు కొలత వ్యవస్థను ఉపయోగించి క్వారీలు గుర్తించబడ్డాయి. ఇటీవల గొలుసు కొలత వ్యవస్థను తీసివేసి ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్ (ఈటీఎస్) వ్యవస్థ కొలత కోసం ఉపయోగించబడింది. ఇది సరిహద్దు ఏర్పాటులో వ్యత్యాసాలకు దారి తీస్తుంది. ఇది గని సరిహద్దులకు సంబంధించి గందరగోళాన్ని సృష్టించింది. కాబట్టి పాత పద్ధతిలోనే గొలుసు కొలత పద్ధతినే అనుసరించాలని యజమానులు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని యజమానులు చెపుతున్నారు. ప్రభుత్వం స్పందించి కంకర కష్టాలకు పరిష్కారం దొరకాలని సామాన్యులు కోరుకుంటున్నారు

## పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత...

జిల్లాలో మొత్తం ఓటర్లు 3,72,646 మంది ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు 181722 ఉన్నారని, మహిళా ఓటర్లు 190872 మంది, ఇతరులు 2 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇ.వి శ్రీనివాస్ రావు, నేహాల్, బిఆర్ఎస్ నుండి ప్రవీణ్ కుమార్, బిజెపి నుండి నిశాంత్, వైసిపి నుండి రజినికాంత్, టిడిపి నుండి లక్ష్మణ్, తదితరులతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి : ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి.

జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు రెండు బాక్స్ లను సిద్ధం చేయాలి. ప్రతి రూట్ కు రెండు బస్సులను ఉండే విధంగా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, సీసీ టీవీలు తదితర సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా నోడల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందంతో పాటు ర్యాలీలను, సభలను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల సంబంధించిన ఇతర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నోడల్ అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, ఇతర నోడల్ అధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్తజనం





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మినీ మేడారం సందర్భంగా మంత్రి సీతక్క వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రింకింగ్ వాటర్, క్యూ లైన్ లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని, ఎప్పటికప్పుడు అధికారులు జాతరపై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారు. ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభమేళా మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్ సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్నవాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వధువులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి.

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కాస్రబోయిన కుమార్ కుమారుడు నాగరాజు సౌజన్య వివాహ వేడుకలో గురువారం పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎస్. ఆర్ ..ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , యూసుఫ్ భాష మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ,ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని శివాలయం లో ప్రత్యేక పూజలు చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండల కేంద్రంలో కల పురాతన శివాలయం లో ఆలయ కమిటీ చైర్మన్ బందెల బాలరాజ్ మాజీ సర్పంచ్ గారె నర్సయ్య వినతి మేరకు అలయాన్ని సందర్శించి, కొన్ని అభివృద్ధి పనులు అయిన పెయింటింగ్ పనులు మరియు వచ్చే మహా శివరాత్రి రోజు శివాకల్యాణం జరిపించి అన్న దాన కార్యక్రమాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయిస్తా అని హామీ ఇచ్చిన. ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు. ఈ కార్యక్రమం పరుపటి శ్రీనివాస్ రెడ్డి,ఈ కార్యక్రమం



లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, చందు రామ్, ఎండీ అక్బర్, చందు సతీష్, ఎండీ యూసఫ్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పాలనలో అభివృద్ధి కుంటుపడింది

**-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు**



**మంగపేట, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):**
మంగపేట మండలంలో ప్రజా ప్రతినిధులు లేక పోవడంతో మండలం లో అభివృద్ధి కుంటుపడింది అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇదే అదునుగా భావించిన కొందరు అధికారులు ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కమలాపురం, గ్రామం తో పాటు కొన్ని గ్రామాల్లో కొందరు అధికారులు గ్రామ సభలు నిర్వహించకుండా, తీర్మాణాలు లేకుండానే పనులు చేస్తున్నారు. మంగపేట మండలం లో ఎన్నికలు లేక 14 సంవత్సరాలు గా మండలం అభివృధికి దూరంగా వుంది. ఈసందర్భాన్ని ఆసరాగా చేసుకొని కొందరు అధికారులు జీపీ నిధులు మింగి, సస్పెండ్ ఐన సంఘటనలు చాలా వున్నాయి. కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి, గ్రామసభలలో తీర్మాణాలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రావుల జానకిరావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పొడెం రవీందర్, జిల్లా సీనియర్ నాయకుడు రామిడి సురేష్ పటేల్, మండల కార్యదర్శి నిడదవోలు శ్రీను, మల్లారెడ్డి, అజ్జుబాయ్, మూతి రవి,మిణుగు తిరుపతి, సునీల్ శివకుమార్, వీర్ల మదు, అరెల్లి మదు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి. పి.సి.సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.



**రాయపర్తి , ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):**
రాయపర్తి మండల కేంద్రము లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మెన్ కసరబోయిన కుమార్ కుమారుడు నాగరాజు మరియు కావ్య శ్రీ వివాహ వేడుకలో గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి. పి. సి. సి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ మహమూద్, సీనియర్ నాయకులు మచ్చ నీలయ్య, కోతి వీరయ్య, ఆకుల సురేందర్ రావు, మహ్మద్ నయీం, పోగులకొండ వేణు, రాయపర్తి మాజీ టౌన్ యూత్ అధ్యక్షులు బక్కటట్ల శివరాజ్, రామారావు, చందు పర్వతాలు, ఆకుల అనిల్, చిన్నాల యకయ్య, బక్కతట్ల శేఖర్, చేగొండ. ప్రశాంత్ ,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు.



**రాయపర్తి ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండల కేంద్రంలోని మాజీ టి. పి. సి. సి సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన శివరామపురం ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు. బి చెడుపాక రాజు,చెడుపాక సందీప్,తాటికాయల రఘుపతి చెడుపాక సుధాకర్,చెడుపాక మధు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబా**
**- ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం**




**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ పరిధిలోని ఉర్సు సీ ఆర్ సి భవన్ లో గురువారం రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మహిళల ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మలా గీతాంబా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి యం. సాయికుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబ శివరావు అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించ డం జరిగింది. అనంతరం న్యాయమూర్తి నిర్మలా గీతాంబా మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు కుటుంబ, పిల్లల బాధ్యతలతో వారి శరీరంలో జరిగే అనారోగ్య సమస్యలను త్వరగా గుర్తించక, సరియైన పౌష్టిక ఆహారము తినక అనేక వ్యాధులకు గురి అవుతున్నారు. ఎక్కువ మంది స్త్రీలు మానసిక, సాంఘిక, ఆర్థిక సమస్యలతో పాటు వ్యక్తిగతంగా వారి ఆరోగ్యమును నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే స్త్రీలకు రక్తహీనత సమస్యలు, సంక్రమిత, అసంక్రమిత వ్యాధులు మొదలగునవి వ్యాప్తి చెందుతున్నాయి. కావున ప్రతి స్త్రీ తన ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ వహించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సేవలను విస్తృతం చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడు తూ గ్రామాలలో, మండలాలలో, పట్టణ ప్రాంతంలోని ఆరోగ్య సమస్యత్మక ప్రాంతాల ప్రజలను గుర్తించి , వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపినారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు , వివిధ శాఖ అధికారులు ఆరోగ్య శిబిరాలకు సహకరిస్తూ ప్రజలలో నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య విద్య బోధన చేయాలని కోరారు. ప్రజలు కూడా వారి ఆరోగ్య సమస్యలకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా పరీక్షలు తగిన చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో 50 మంది పురుషులు, 61 మంది స్త్రీలు, 80 ల్యాబ్ పరీక్షలు మొత్తము 111 మందికి ఉచితంగా పరీక్షలు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, సీఐ వెంకటరత్నం, ఎస్సై సురేష్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, రుద్రమదేవి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పొన్నం రాధిక, సి. బి. ఓ, ఈశ్వరయ్య ప్రోగ్రామ్ మేనేజర్, సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం



**మరిపెడ,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరొత్తంరెడ్డి పాల్గొనిమాట్లాడుతూ ఉపాధ్యాయులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్ని కల్లో టిఆర్ఎస్,కాంగ్రెస్ కనీసం అభ్యర్థిని కూడ పెట్టకుండా ఓటమిని అంగీకరించారు అని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పి. ఆర్. సి.,టి. ఎ.,డి. ఎ. లను పెంచుతా మని అని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మోసం చేసింది అని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడ ఇవ్వకుండా పదవి విరమణ వయసును పెంచి నిరుద్యోగా యువతకు ప్రభుత్వం ఉద్యోగం రాకుండ చేయాలని ఆలోచిస్తుంది అని అన్నారు. ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వానికి తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం 317 జీవో తీసుకువచ్చి ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తే ఆరోజు ఉపాధ్యాయుల పక్షాన నిలబడి కొట్లాడింది భారతీయ జనతా పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ ప్రబారి యాప సీతయ్య, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ నాయక్,నియోజకవర్గం ఎన్నికల కన్వీనర్ ధర్మారపు వెంకన్న,చీకటి మహేష్,కాంతమ్మ, పెంటయ్య,మండల అధ్యక్షులు భరత్, వేణు,మంగమ్మ, దేవా,గణేష్,గంగాధర్,సీనియర్ నాయకులు లక్ష్మణ్, నవీన్, భాస్కర్,హరికృష్ణ,హుస్సేన్, లక్ష్మీనారాయణ వ్యాస్,రెహమాన్, పాల్గొన్నారు.

# మరిపెడ హైస్కూల్లో ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

**-బయగాని రామ్మోహన్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు**

**మరిపెడ,ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):**
మరిపెడ ఉన్నత పాఠశాల లో ఇన్చార్జి ప్రధానో పాధ్యా యులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో ఆంగ్ల కవయిత్రి సరోజినీ నాయు డు పుట్టినరోజు సందర్భ ంగా గురువారం ఎస్సీ ఈ ఆర్టీ ఆదేశాల మేరకు ఆంగ్ల భాషా దినోత్స వం గా ఘనం గా జరు పు కోవడం జరిగి ంది. ఈ కార్య క్రమంలో వారు మాట్లాడు తూ ఇలాం టి పోటీల ద్వారా ఆంగ్ల భాష నైపుణ్య అభివృ ద్ధికి ఎంతో దోహదపడు తుందని అన్నా రు. విద్యార్థి నీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అంత ర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులో మెలకు వలు సాధిం చాలని కోరారు. ఈ సమా వేశంలో వ్యాసరచన, ఉప న్యాసం ,క్విజ్,ఇంగ్లీష్ ఒలం పి యాడ్, స్టోరీ టెల్లింగ్ ,స్టోరీ రైటింగ్,స్కిట్స్, డాన్సు లు,పోయెట్రీ రెసిటేషన్ లలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగిం ది. ఈ సమావేశంలో ఆంగ్ల ఉపాధ్యాయులు దేవుల ,నెహ్రూ, ఉపాధ్యాయ బృం దం మరియు విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**టేకుమట్ల ఫిబ్రవరి13 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ఏఆర్ఎంఆర్ గార్డెన్స్ లో జరిగిన రావుల సదయ్య కూతురు అలాగే మండలంలోని అశిరెడ్డిపల్లె గ్రామంలోని అమ్మ గార్డెన్ లో బేతు రాజయ్య యాదవ్ వారి కుమారుడి వివాహాలు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు చిరు కానుక అందించి ఆశీర్వదించిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. వారివెంట బిఆర్ఎస్ నాయకులు వైనాల రవీందర్,కత్తి సంపత్ గౌడ్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,తోట గట్టయ్య,కోయల చిరంజీవి,మోతె రాజమౌళి,నరేష్,దాసరి కుమారస్వామి,పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఇసుక సొసైటీల మండల కమిటీ ఎన్నిక

**-పెసా చట్టానికి విఘాతం కలిగితే ఊరుకునేది లేదు**

**వెంకటాపురం,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రభుత్వం ఇసుక నూతన పాలసీ ద్వారా ఆదివాసీలకు అన్యాయం చూస్తోందని నూతనంగా ఎన్నికైన మండల కమిటీ నాయకులు ఆరోపించారు. గురువారం ఆదివాసీ శ్యాండ్ సొసైటీ మండల కమిటీ ఎన్నిక ముత్రవానిగూడెంలో జరిగింది. మండల అధ్యక్షురాలుగా వాసం రజిని, ఉపాధ్యక్షురాలుగా ఈర్ల పద్మ, ప్రధాన కార్యదర్శిగా తాటి సుగుణ, కార్యదర్శులుగా ఇర్ప విజయ, రాజకుమారి, కొప్పిడి శ్రీదేవి, గౌరవ సలహాదారులుగా సోలం చిలకమ్మ వివిధ గ్రామాల సొసైటీ సభ్యుల చేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ..ప్రభుత్వం పీసా చట్టాన్ని ఉల్లంఘించి కాంట్రాక్టర్లకు మేలు జరిగేలా నిర్ణయాలు చేస్తే ఉద్యమిస్తామని హెచ్చరిచారు. పూర్వ పద్ధతిలోనే ఇసుక విధానం ఉండాలని కోరారు. క్యూబిక్ మీటర్ కు వెయ్యి రూపాయలు, డంపింగ్ యార్డ్ కు ఎకరానికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టా భూములకు ఇసుక అనుమతులు ఇవ్వొదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



# పాలెంవాగు ప్రాజెక్ట్ నుండి సాగునీళ్లు ఇవ్వాలి

**-ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో ఈ ఈ కి వినతి పత్రం**



**వెంకటాపురం,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు సాగునీళ్ళు సకాలంలో రావడం లేదని గురువారం ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పాలెంవాగు ప్రాజెక్ట్ ఈ ఈ జగదీష్ కు వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనంలో వినతిపత్రం అందజేశారు. పాలెంవాగు ప్రాజెక్ట్ నీళు ్ళ రాక మొక్కజొన్న పంట ఎండి పోయి అప్పుల భారం తట్టుకోలేక కచ్చులపు చందర్ రావు అనే ఆదివాసీ రైతు ఆత్మ హత్య చేసుకున్నాడని ఈ ఈ కి తెలిపారు. మూడేళ్లుగా సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. ప్రధాన కాలువకు ఉన్న తూములకు గేట్లు లేక నీరు మొత్తం వృధా అవుతోందని, తక్షణమే గేట్లు పెట్టాలన్నారు. ముప్పై ఎకరాల విస్తీర్ణం ఉన్న చిరుతపల్లి చెరువుకు ప్రధాన కాలువ నుండి తూము లేకపోవడం కారణంగా చెరువులోకి నీళ్ళు రావడం లేదని తెలియజేసారు. చెరువుకు నీళ్ళు వచ్చే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరినారు. దిగువ భాగాన ఉన్న బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నవేల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించాలని అన్నారు. కాలువ పైన ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాలువకు అడ్డు కట్ట వేయడంతో కిందికి నీళ్ళు రాక పోవడంపైన అసహనం వ్యక్తం చేశారు. నీళ్ల కోసం ప్రతియేటా పోరాటం చేయాల్సి వస్తోందని, మొక్కజొన్నపంట ఎండి పోయినందుకు చనిపోయిన చందర్ రావు ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఈ ఈ జగదీష్ ని డిమాండ్ చేశారు. చనిపోయిన చందర్ రావు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగింది. పిల్ల కాలువల పూడిక తీయమని నర్సింహా మూర్తి కోరగా అది తమ బాధ్యత కాదని, ఎంపిడిఓ చేత ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పూడిక తీపించు కోవాలని ఈఈ జగదీష్ సూచించారు. సత్వరమే బర్లగూడెం గ్రామపంచాయతి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. రైతులు ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ కి మాలోతు శాంతి కుమార్ రాజీనామా......!

**గార్ల, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ గార్ల మండలం లో ఉన్న ప్రాథమిక సభ్యత్వానికి, శాఖ కార్యదర్శికి రాజీనామా చేస్తు న్నట్లు మాలోతు శాంతి కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ నేను గత 14 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీలో కొనసాగుతూ, ఎస్ఎఫ్ఐ లో క్రియాశీలకమైన పాత్ర పోషించి జిల్లా కేంద్రంలో ఉద్యమా న్ని నడిపిస్తూన్న నేపథ్యంలో పార్టీ జిల్లా కార్య దర్శి సాదుల శ్రీనివాస్ నాపై కక్ష గట్టి ఉద్దేశపూర్వకంగా అవమానపరుస్తూ గతంలో మాట్లాడారు.. సిపిఎం పార్టీ జిల్లా కమిటీలో నేను అతనిని ప్రశ్నించినందుకు ఆనాడు నన్ను జిల్లా కమిటీ నుండి సోకాజ్ నోటీసు ఇవ్వకుండా పార్టీ జిల్లా కమిటీలో నుండి సాదుల శ్రీనివాస్ తొలగిం చాడు....గిరిజనులను జిల్లా లో ఎదగనివ్వ కుండా నియంత్ర ధోరణితో వ్యవహరించడం పట్ల అనేకమంది గిరిజన లంబాడీలు పార్టీకి దూరమయ్యారని గుర్తు చేశారు. రాజీనామా చేశాక బహిష్కరించే హక్కు ఎవరికి లేదని, అలా చేస్తే కోర్టులో పరువు దావ కేసు వేస్తామని హెచ్చరించారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్ జెయు నేతలు

**చిట్యాల,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**
సీనియర్ జర్నలిస్టు జనం సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తడక సుధాకర్ తండ్రి ప్రథమ వర్ధంతి వేడుకలు చల్లగరిగ గ్రామంలో గురువారం జరగగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్ కుటుం బాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ జిల్లా నాయకులు గట్టు రవీందర్ బండారు రాజు రాజేందర్ ఖ్యాతం మహేందర్ పాల్గొన్నారు.



# నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి

**- ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలి**

**- మాజీ సర్పంచ్ గుగులోత్ లాల్ సింగ్**

**- యలమంచిలి తండాలో అయ్యప్ప ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాపు ప్రారంభం**

**మరిపెడ,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి) :**
నాణ్యమైన సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ సర్పంచ్ గుగులోత్ లాల్ సింగ్ అన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని యలమంచిలి తండాలో ప్రొపరేటర్ ధరావత్ చైతన్య సురేష్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప ఫెర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్, సీడ్స్ షాపు ను మాజీ సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశా లను అందిపుచ్చుకొని ఆర్థికపరిపుష్టి సాధించాలన్నారు. యువత తన కాళ్లపై తాను నిలబడేందుకు స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. చేసే వ్యాపారంలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసం పొంది దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణ నాయక్, బానోత్ భద్రు, లంబాడి ల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ ,వీరన్న, వెంకన్న, రామకోట ి, శంకర్ ,రామ, శ్రీహరి, తండా పెద్దలు ,తండవాసులు ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి



**టేకుమట్ల ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ఆశిరెడ్డిపల్లిగ్రామంలో అమ్మ గార్డెన్ లో పంగిడిపల్లి గ్రామ వాస్తవ్యులు బేతు రాజయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సట్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, కూర వెంకట్ రాజిరెడ్డి, పెరమండ్ల మొగిలి, గంధం సారయ్య మండల నాయకులు వ్యాసనవేని సతీష్ రావు, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.ములుగు ఎస్పి శబరీష్**



**మంగపేట, ఫిబ్రవరి13(ప్రజా జ్యోతి ):**
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశించారు. ములుగు జిల్లాలోని మంగపేట పరిధిలో గల రాజుపేట, కత్తిగూడెం ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు. క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వివరాలు ఇవ్వని వారికీ మళ్ళీ కులగణ

**- 3.1%కుటుంబాలకు కోసమే.**

**- ఇంటింటి సర్వే సిబ్బందికి వివరాలు అందజేయండి.**

**- ఈదులకంటి. రవీందర్ రెడ్డి.**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు.**

**రాయపర్తి , ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వే విషయంలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది అని ఇదివరకు నిర్వహించిన సర్వేలో మిగిలిపోయిన 3.1 శాతం కుటుంబాల కోసం మరోమారు సర్వే చేపట్టాలని నిర్ణయించింది.. ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వేను చేపట్టనుంది. సర్వే పూర్తయిన తర్వాత బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందనుంది. కావున మిగిలిన వారంతాను వివరాలు నమోదు చేసుకోవాలని కోరనైనది.

## కేయు రిజిస్ట్రార్ ను కలసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి రాధిక



**వరంగల్ సిటీ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. వి రామచంద్రం ను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వరంగల్ ఈస్ట్ ప్రిన్సిపాల్ డా. వి. రాధిక గురువారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలకు సంబంధించిన అకడమిక్ విషయాలు వారితో కూలంకుషంగా చర్చించారు. అనంతరం గురుకుల డిగ్రీ కళాశాల విద్య పట్ల వారు కేయు రిజిస్ట్రార్ సానుకూల స్పందన తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాధిక తెలిపారు. అందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.రాధిక తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. మమత, డా. బి. శ్రీదేవి, డా. డి. మాధవి పాల్గొన్నారు.

## వరి విత్తనాలు వెదజల్లే పద్ధతిలో రైతులకు లాభాలు




**వాజేడు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మవరం గ్రామంలో గల రైతులకు నేరుగా వరి విత్తనాలు వెధ జల్లే పద్ధతిలో వరి సాగుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ మాట్లాడుతూ వరి విత్తనాలను వెద జల్లే పద్ధతిద్వారా రైతుకు నారుమడికి అయ్యే రెండు వేల రూపాయల ఖర్చు, నాటు వేయడానికి కూలీలకు అయ్యే ఐదు వేల రూపాయల ఖర్చుతో సుమారు ఒక ఎకరానికి ఏనమిది వేల రూపాయల వరకు ఆదా చేసుకోవచ్చని, అంతేకాకుండా పది కిలోల వరి విత్తనాలు మాత్రమే అవసరం అవుతాయని, శ్రమ కూడా తక్కువ అని తెలిపారు. వెద జల్లే పద్ధతిలో వరి పండించే రైతులకు సూడోమోనస్ అనే జీవ శిలింద్ర నాషిని, భాస్వరం కరిగించి ఇచ్చే బాక్టీరియను రైతులుకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు హరీష్, జాఫర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవ కార్యక్రమం

**- వసతి గృహాలలోని విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన**



**వాజేడు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కుష్టు వ్యాధి నిర్మూలన కొరకు నిర్వహించే పక్షోత్సవాల కార్యక్రమం 13వ తేదీతో ముగుస్తున్నందున వైద్యాధికారి మధుకర్, మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలోని జంగాలపల్లి గ్రామంలో గల గురుకులం, కేజీబీవి వసతి గృహాలలోని విద్యార్థులకు కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించి విద్యార్థులతో కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ స్పర్శ లేని రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు ఉన్నవారు పరీక్షించుకోవాలని తెలియజేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలు అడిగి వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. అలాగే మినీ గురుకులంలో వంటశాలను తనిఖీ చేసి పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని, విద్యార్థుల ఆరోగ్యాల పట్ల బాధ్యతగా ఉండాలని వంటశాల సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, లకం, మినీ గురుకులం, కేజీబీవి ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

**- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్**




**నర్సంపేట/ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశవ్యాప్తంగా విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైస గణేష్ మండిపడ్డారు ఈరోజు నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి జరిగిన తీవ్ర అన్యాయం గురించి నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 – 26 బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి చూపిందని అన్నారు విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు ప్రైవేట్ శక్తులకు ధారాధత్తం చేస్తూ మోడీ ప్రభుత్వం విద్యారంగాన్నీ కార్పొరేటీకరణకు, ప్రైవేటీకరణకు అడుగులు వేసే విధంగా కుట్రలు పన్నుతుందని అన్నారు కొఠారి కమిషన్ ద్వారా 10% నిధులు కేంద్రం విద్యారంగానికి కేటాయించాలి కానీ మోడీ ప్రభుత్వం 10% నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని వెనుకకు నెట్టు వేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు విద్యారంగానికి కేవలం 1,28,650 కోట్లు కేటాయించడం ద్వారా విద్యారంగంలో ఇప్పటికే దేశంలో పాఠశాల విద్యకు నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు రూపాయలు 78,572 కోట్లు నిధులు ఇవ్వడం వల్ల సరికాదన్నారు దీనివలన విద్యారంగంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని మండిపడ్డారు ఇది విద్యారంగ సమస్యలను పరిష్కరించే బడ్జెట్ కాదని కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు ఇప్పటికైనా విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతా మని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి సాయి జయందర్ అఖిల్ జీవన్ రమేష్ ప్రవీణ్ చరణ్ పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను కొనుగోలు చేయాలి

**- క్వింటా మిర్చికి 25వేల మద్దతు ధర ఇవ్వాలి**

**- సిపిఎం నాయకుల డిమాండ్**



**వెంకటాపురం,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాపేడ్, మార్క్ ఫైడ్ సంస్థల ద్వారా మిర్చి పంటను కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కిష్టారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆలుబాక గ్రామపంచాయతీ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్చి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మిర్చి పంటకు తామర,పురుగు తెగుళ్ల పంటకు తీవ్ర నష్టం చేస్తుంటే మరోవైపు పంటకు సరైన గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలలో మిర్చి ధర 12 వేల రూపాయలు మాత్రమే పలుకుతుందని ఒక్కొక్క ఎకరానికి రైతులకు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు పెట్టుబడులు అవుతున్నాయని, పెట్టుబడులకు అనుకూలంగా ధర పలకక పోవడంతో రైతాంగంలో దిక్కు తోచని పరిస్థితి నెలకొందని అన్నారు. భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరుగుతుందని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతులకు భరోసా కింద రుణమాఫీలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.. జిల్లాలో తునికాకు టెండర్లు వెంటనే పిలవాలని లేనియెడల ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సేకరణ చేపట్టాలని, ఒకవైపు తునికాకు ప్రూనింగ్ దాటి పోతుందని అన్నారు . టెండర్లు పిలవకుండా లక్షలాదిమంది పేదలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. తొందరగా టెండర్లు పిలవకపోతే ఫారెస్ట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్ర మాలు చేపట్టాలని నాయకులకు తెలి పారు. పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు,మండల నాయకు లు ఇరుప శీను, రౌతు నరసింహారావు,సోలం రంగయ్య ,గంగిన బోయిన కృష్ణ,కొరసా వీర వేణి, పి.కృష్ణ ,పి.రాం బాబు,మడకం చంద్రావు,కురుసం మల్లయ్య ,తోటపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి గారిని గెలిపించండి

**- కొత్తగూడ మండల ఇన్చార్జి గుగులోత్ స్వరూప**

**కొత్తగూడ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కొత్తగూడ మండల కేంద్రం లోని సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల, మరియు కొత్తగూడ ఆశ్రమ పాఠశాల(బాలికలు), ఓటాయి, పోగుళ్లపల్లి , ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల లో బీజేపీ ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయకులు ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను నేరుగా కలిసి ఓటు అభ్యర్థించి,ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు, ఎమ్మెల్సీ ఎన్నికల కొత్తగూడ మండల ఇంచార్జి గుగులోత్ స్వరూప గారు మాట్లాడుతు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి ప్రశ్నించే గొంతును శాసనమండలి కీ పంపించాలని, ఈ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలు పట్టించుకోవడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఒక సంవత్సరం లో 12 లక్షల ఆదాయం ఉన్న వారికీ ఇన్కమ్ టాక్స్ లేకుండా నిర్ణయం తీసుకుందని, ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహనా ఉండి వారి సమస్య పరిష్కారానికి నిరంతరం పోరాడే పులి సరోత్తమ్ రెడ్డి ని మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి. మురళి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి బోనాల. ప్రవీణ్,బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను ఉపాధ్యక్షులు వజ్జ.రవి సారంగాపాణి, మునిందర్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ లో ఘనంగా టిఈఈ 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ,ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ టిఈఈ 1104 యూనియన్ ఆవిర్భవించి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ సర్కిల్ ఆఫీస్ వద్ద టిఈఈ 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. వరంగల్ సర్కిల్ ఆఫీస్ వద్ద టిఈఈ 1104 యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంపెనీ (టిజిఎన్ పిడిసిఎల్) అదనపు కార్యదర్శి కె. రంగారావు చేతులమీదుగా జెండా విష్కరణ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,వరంగల్ ప్రాంతీయ నాయకులు, డివిజన్ నాయకులు, సభ్యులు,కార్మికులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి**

**-కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్**



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం రోజు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకుల దేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేద న్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మెన్ సంపెల్లి నర్సింగ రావు,చిట్యాల మార్కెట్ కమీటీ వైస్ ఛైర్మెన్ ఎండి రఫీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్,మండల అధ్యక్షుడు కుమార స్వామి,మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము మండల నాయకులు పోలినేని లింగారావు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసత్యప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్..

**-బిఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు**

**-తెలంగాణ ఉద్యమకారుడు దామెర మొగిలి.**



**పరకాల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** రైతు భరోసా సంవత్సరానికి 6000 రూపాయలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుడు దామెర మొగిలి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండు ద పాలుగా పదివేల రూపాయలు రైతులకు రైతుబంధు కేసీఆర్ ఇచ్చేవాడని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేసి 15000 రైతు భరోసా అని చెప్పి దానిని 12 వేలకు కుదించుకొని అవి కూడా సంవత్సరానికి ఒకసారి మాత్రమే 6000 మాత్రం వేస్తుందని విమర్శించారు. కుంటి సాకులతో ఇప్పటివరకు ఎకరం లోపు ఉన్న రైతులకు కూడా రైతు భరోసా డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అసత్య ప్రచారలతో కాలం వెళ్లబోసుకుంటుందని రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని దృఢ నిశ్చయంతో ఉన్నారని తెలిపారు.

## గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న పోలీసులు



**ఐనవోలు ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామ శివారులో ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయుచుండగా అనుమానస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనపడ్డారు వారు కనపర్తి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఉండి పోలీస్ లను చూసి పారిపోతుండగా పోలీస్ సిబ్బంది ఎస్ఐ వారిని పట్టుకుని వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి దొరికింది, గంజాయి విలువ సుమారుగా 5000 వరకు ఉంటుంది. గంజాయిని పంచల సమక్షంలో స్వాధీన పరచుకొని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవోలు గ్రామ కార్యదర్శి కిషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా టిఈఈ 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):** విద్యుత్ శాఖ టిఈఈ 1104 యూనియన్ ఆవిర్భవించి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యుత్ శాఖ హన్మకొండ సర్కిల్ ఆఫీస్ లో టిఈఈ 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంపెనీ (టిజీఎన్ పిడిసిఎల్) అదనపు కార్యదర్శి కె. రంగారావు చేతులమీ దుగా టిఈఈ 1104 యూనియన్ పతాక ఆవిష్కరణ(జెండా ఆవిష్క రణ)కార్యక్రమం విజయ వంతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ,హన్మకొండ ప్రాంతీయ నాయకులు, డివిజన్ నాయకులు, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆస్తి పంపకాలు రిజిస్ట్రేషన్ అనంతరం అంత్యక్రియలు పూర్తి

**- నాలుగు రోజుల ఉత్కంఠకు తెర**



**కొడకండ్ల / జనగామ , ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :** అనారోగ్యంతో కుటుంబ పెద్ద మృతి చెందగా ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదంతో మూడు రోజులుగా అంత్యక్రియలు నిర్వహించని కుటుంబ సభ్యులు గురువారం వ్యక్తి చనిపోయిన నాలుగవ రోజు ఆస్తి పంపకాల విషయం పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అనంతరం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన ఎలికట్టే యాదగిరి (60) ఈ నెల 09 సోమవారం మృతిచెందగా యాదగిరి మొదటి భార్య కుమారుడు రమేష్, రెండవ భార్య పద్మ , కూతురు శోభారాణి ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదంతో మూడు రోజులుగా అంత్యక్రియలు నిర్వహించకపోవడం చర్చనీయాంశమైంది. గురువారం ఉదయం నుండి జరిగిన పరిణామాల అనంతరం సాయంత్రం ఏడున్నరకు తహసిల్దార్ కార్యాలయంలో కొడుకు రమేష్ కు వాటా కింద రావలసిన పొలం పట్టా చేపించడంతో వివాదం ముగిసింది. అనంతరం ఏడునూతుల గ్రామంలో యాదగిరికి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు ముగియడంతో అధికారులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## షేర్ ఎన్జీఓ 'శిరీష' కు ప్రశంస పత్రం



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** షేర్ ఎన్జీఓ కో ఆర్డినేటర్ 'శిరీష' కు ప్రశంస పత్రం అందించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలలో ఆపరేషన్ స్మైల్ -11కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా కో ఆర్డినేటర్ శిరీష వరంగల్ జిల్లా అడిషనల్ డిసిపి రవి చేతుల మీదుగా గురువారం ప్రశంస పత్రం అందుకుంది. యాంటి హ్యూమన్ ట్రాఫిక్ సిఐ వెంకన్న మరియు కో ఆర్డినేటర్ శిరీష, జగన్ కలిసి షేర్ ఎన్జీఓ కార్యక్రమాలను, విధి విధానాలను వివరించారు. అనంతరం డైరీ మరియు క్యాలెండర్ ని అడిషనల్ డిసిపీ కి అందించారు.

## గోశాలలో గరుకు స్థంభం ప్రతిష్టాపన



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** వరంగల్ వాసవి క్లబ్ స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో నగరంలోని గోవిందరాజుల గుట్ట ప్రాంతంలో ఉన్న గోశాలలో గురువారం గరుకు స్తంభం ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆవుకి ఈశ్వరుడు మన అభ్యునతి కోసం ఒక బలహీనత పెట్టాడనీ, ఆవుకు తరచుగా దురదలు వస్తుంటాయని ఆ దురద పోగొట్టుకొనేందుకు తోకతో ఒంటి పై కొట్టుకుంటుందనీ, చెవి మెడ క్రింద అందని భాగాలకు దురద పెట్టినప్పుడు గరుకు స్తంభానికి వేసి ఆ భాగాన్ని రుద్దుతుందని, అప్పుడు కొన్ని వెంట్రుకలు రాలి భూమి మీద పడతాయని ఇలా రాలిన మరుక్షణం ఆ గరుకు స్తంభం వేసిన వారి ఏడు తరాలు నరక లోకం నుండి స్వర్గలోక ప్రాప్తి జరుగుతుందని వేదాలలో చెప్పబడిందని అన్నారు. గోవు వల్ల అంతటి అభ్యున్నతి ఉందని గోవు చేసిన సేవ హెూత్రనికి చేసే సేవతో సమానమని అందుకే గోశాలలో గరుకు స్తంభం వేయించడానికి మించిన సేవ మరొకటి లేదని అయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ, బులియన్ మర్చంట్ గోల్డ్ అండ్ జ్యువెలరీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాసులు, మరియు వాసవి స్మార్ట్ సిటీ క్లబ్ ప్రెసిడెంట్ ఎల్లంకి సంతోష్ కుమార్, సెక్రటరీ బల్లి నరేష్ కుమార్, ట్రెజరర్ బుద్ధ సతీష్ కుమార్, జోన్ చైర్మన్ ఎలగందుల రాజేంద్రప్రసాద్, రీజియన్ చైర్మన్ పుల్లూరు శ్రీధర్, ఐపీసీ తోట వైద్యనాథ్ మరియు క్లబ్ సభ్యులు ,పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపినీ.

**- ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలంమైలారం గ్రామంలో గురువారంఆర్థిక ఇబ్బందులతో బాధ బడుతున్న జిల్లా రాజు, రాజకుమార్ కుటుంబలకు పండుగ సందర్భంగా 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ లను ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణి చేసినఎస్. ఆర్. ఆర్ ఫోన్డేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లోఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, కోలా సంపత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నాగూర్ల వెంకన్న దంపతులు



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ వారి అల్లుడు కూతురుల దంపతుల చిన్నారుల నామకరణ మహోత్సవ కార్యక్రమం ఎస్సార్ బంకేట్ హాల్ కే యూ క్రాస్ హనుమాన్ నగర్ హన్మకొండ ఫంక్షన్ హాల్ లోకి ముఖ్యఅతిథులుగా హాజరైన రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్న దంపతులు కలిసి చిన్నారులను ఆశీర్వదించి నాగూర్ల దంపతులు మాట్లాడుతూ. చిన్నారులు ఉన్నత చదువులు చదువుకోవాలి విద్యావంతులు కావాలని అలాగే నిండు నూరేళు చల్లగా ఉండాలని పూర్ణ మనసుతో దీర్ఘాయుష్మాన్ భవ అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, తంగెడ నగేష్, తంగెడ మహేందర్, టెంకురాల రాజు, కుర్ర సాంబమూర్తి గౌడ్, గొల్లె మహేందర్, వెల్తూరి స్వామి, ఎర్రవెల్లి రవీందర్రావు, దూలం ప్రభాకర్, దూలం సుధాకర్, పిట్టల రమేష్, హింగె రవీందర్, ఇరువాలా మొగిలి, ప్రెస్ మిత్రులు. ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, వాక్ స్వేచ్ఛ రిపోర్టర్, నార్లగిరి మహేందర్, దిశా రిపోర్టర్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## బంజారా సంస్కృతిని చాటే వేడుక.

**-బంజారా ఉద్యోగులకు సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి**

**-బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్**

**-లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్.**

**మరిపెడ,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**



బంజారా ఉద్యోగులకు సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలని లంబాడీల ఐక్యవేదిక డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. బంజారాల ఆరోగ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటిస్తే బంజారా ఉద్యోగులు తమ ఆరాధ్య దైవానికి ఘనంగా నివాళులు అర్పించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. బంజారా ఉద్యోగులకు సెలవు ప్రకటించడం వలన వారి మనోభావాలు దెబ్బతినకుండా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. మరిపెడ మండల కేంద్రంలో ప్రవీణ్ నాయక్ విలేకరుల సమావేశములో మాట్లాడుతూ అందరి దేవుళ్ళను గౌరవించాలి అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ గొప్ప వ్యక్తి అని,ఆయన బోధనలు నేటికీ మనకు మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. ఒక పని మొదలుపెడితే అది పూర్తయ్యే వరకు వదలకూడదు అనే సేవాలాల్ సందేశాన్ని వారు గుర్తు చేశారు.

# రైతు భరోసా కాదు...రైతు గోస

**-రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-మండల బిఆర్ఎస్ నాయకులు కండె సుధాకర్**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
ఎన్నికల ముందు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తర్వాత అన్ని వర్గాలను మోసం చేస్తుందని భీమదేవరపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి కండె సుధాకర్ అన్నారు. ఏడాది గడుస్తున్నా ఇంతవరకు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గురువారం విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేయడం అంతాగందరగోళంగా మారిందని అన్నారు. రైతుకు ఎంత భూమి ఉంటే అన్ని డబ్బులు లెక్క ప్రకారం ఖాతాల్లో జమ కావాలి. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అలా డబ్బులు పడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాలో కోతలు పెడుతుందన్నారు. ఎలాంటి స్పష్టమైన విధానం ప్రభుత్వానికి లేకుండా పోయిందన్నారు. యాసంగి పంట సాగుకు సంబంధించిన రైతు భరోసా ఇప్పటవరకు మూడు విడతల్లో వేశామని గొప్పలు చెప్పుకుంటు న్నారు. కానీ ఇంతవరకు ఒకఎకరం ఉన్న రైతులకు దిక్కులేదన్నారు. ఒకవేళ డబ్బులు పడిన కోతలు పెట్టి రైతు భరోసా వేస్తున్నారన్నారు. రెండు సర్వే నంబర్లు ఉంటే దానిలో ఒక సర్వే నెంబర్ కోత పెట్టడం, గుంటల్లో లెక్కలు తప్పులు చేసి కోతలు పెడుతు ందన్నారన్నారు. కనీసం ఇచ్చే డబ్బులు కూడా కరెక్టుగా వేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. మూడెకరాల లోపు వారికి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్తుందని, కానీ రైతులు బ్యాంకుకు వెళ్లి చూస్తే సగం డబ్బులు పడ్డాయి అని రైతులుగా వాపోతున్నార న్నారు. ఇదేం ప్రభుత్వం చెప్పిన మాటేంటని మండిపడ్డారు. మండలంలోని వంగర గ్రామానికి చెందిన రైతుకు ఒక ఎకరం 12 గుంటలు గంటల వ్యవసాయ భూమి ఉండగా సాగు చేసుకుంటున్నాడు. ఈ రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎకరం 6000 చొప్పున మొత్తం రూ. 9300 రావాలి. కానీ రూ. 2550 మాత్రమే వచ్చాయి. రూ. 6750 తక్కువగా వచ్చాయి. మండలంలో ఎనిమిది మంది రైతులకు ఇలాగనే తక్కువ డబ్బులు పడ్డాయని రైతులు తెలిపారన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు రైతులకు పడుతున్న డబ్బులకు పొంతన లేకుండా పోయింద న్నారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిని సంప్రదిస్తే చాలామందికి ఇలానే పడుతున్నాయని మాకేం తెలియదని సమాధానం చెప్తున్నార న్నారు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇదేం ప్రభుత్వం ఇదేం రైతు భరోసా అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పూర్తి రైతు భరోసా డబ్బులు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

**- క్రీడా మైదానానికి లైటింగ్ డొనేట్ చేసిన 'సతీష్'**

**దామెర, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సతీష్ ముదిరాజ్ తెలిపారు. దామెర మండలం ఊరుగొండ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో వాలిబాల్ లాంటి క్రీడలు ఆడేందుకు సాయంత్రం సమయంలో ఇబ్బంది అవుతుందని కొందరు యువకులు సతీష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన సతీష్




యువకులకు ఎల్ఈడి లైట్లు అందించారు. 120 మెగావాట్ల తో రెండు సంవత్సరాల వారంటీ గల 6700 రూపాయలతో 4లైట్ లను (డొనేట్ చేయడం) అందించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా మంచి ఆరోగ్యాన్ని, శరీర సౌష్టవాన్ని అందిస్తూ పేరు ప్రఖ్యాతులను సంపాదించేందుకు బాటలు వేస్తాయన్నారు. యువకులు, అలాగే వివిధ వృత్తి పనుల్లో, రోజు వారి పనుల్లో నిమగ్నమైనప్పటికి ఉదయం 7:00 గం లోపు అలాగే సాయంత్రం వేల లో మైదానంలో వాకింగ్ చేసి క్రీడాలు ఆడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలెపాక రాజేందర్, నల్ల సునిల్, జన్ను అనిల్,పోలేపాక ప్రశాంత్,పోలేపాక అఖిల్, తిక్క రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కోటగుళ్లలో పేరిణి నృత్యం చిత్రీకరణ



**గణపురం,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో పేరిణి నృత్యాలను చిత్రీకరించారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో గురువు పేరిణి సందీప్ ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు డైరెక్టర్ శ్రవణ్ విక్టరీ ఏపూరి పర్యవేక్షణలో 50 నిమిషాల నిడివితో పేరిణి నృత్యాలను గురువారం చిత్రీకరించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కోట గుళ్లను ఎంపిక చేసి



నూతన అంశాలను ప్రాతిపదికగా పేరిణి ప్రాముఖ్యతను భావితరాలకు అందించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేరిణి నృత్యం గురువు సందీప్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాకతీయుల శిల్ప సంపదను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందని సందీప్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణకు పేరిణి నృత్య బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పిడిఎస్ బియ్యానికి అడ్డగా మారిన నడికూడ



**పరకాల, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):**
పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీధర్ అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వచేసినట్లు నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ సిఐ ఎస్. రాజు చర్లపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా 30 క్వింటాల బియ్యం పట్టుకోవడం జరిగింది. వాటి విలువ దాదాపు 72 వెయ్యిలు ఉంటుందని తెలిపారు. వాటిని తదుపరి చర్యలు నిమిత్తం పరకాల పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఆర్ఎస్ఐ భాను ప్రకాష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేత

**గణపురం ,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ధర్మారావు పేటలో సింగరేణి ఓపెన్ కాస్ట్ 3 ప్రభావిత ప్రాంతంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన మహిళలకు గురువారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను అందుతాయని తెలిపారు. టైలరింగ్ కోర్స్‌లో సాధించిన నైపుణ్యాన్ని వృథా చేయకుండా, నిరంతరం అభ్యాసం చేసి ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించాలని సూచించారు. సింగరేణి సేవా సమితి మహిళల సాధికారతకు ఉపాధి పరిమాణ కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్, సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, టైలరింగ్ టీచర్ సుజాత, శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఓటర్ల సౌకర్యం కొరకు పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు చేయాలి

**- మండల అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కు వినతి**



**వాజేడు, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసిల ఎన్నికల కొరకు పోలింగ్ కేంద్రాల అంశంపై వివిధ రాజకీయ పార్టీలు, మాజీ ప్రజా ప్రతి నిధులు, నాయకులతో అధికారులు గురు వారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం అన్ని రాజకీయ పార్టీలు సంయుక్తంగా మండల అభివృద్ధి అధికారి విజయ కు పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, ఓటర్ల సౌకర్యం కొరకు వినతి పత్రాన్ని అందజేశారు. బొల్లారం గ్రామంలోని గిరిజనులు మొరుమూరు ఎంపీటీసీ సిగ్మెట్ లో ఉన్నారని, బొల్లారం ఆదివాసి గిరిజన ఓటర్లు సుమారు 8 కిలోమీటర్లు కాలినడకన వచ్చి ప్రగళ్ళపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేయవలసిన దుస్థితి నెలకొందని, ఆరుగుంటపల్లిలో బొల్లారం, ఆరుగుంటపల్లి గిరిజన ఓటర్లకు అందుబాటులో ఉండే విధంగా నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. అలాగే కృష్ణాపురం ఎంపీటీసీ పరిధిలో ఉన్న పెద్ద గంగారం ఓటర్లు ఆ గ్రామాలకు దగ్గరగా ఉన్న టేకులగూడెం పోలింగ్ కేంద్రానికి ఓటర్లను బదిలీ చేయాలని, అలాగే ఏడ్జర్లపల్లి ఎంపీటీసీ పరిధిలోని మండపాక ఓటర్లను దగ్గరగా ఉన్న పూసూరు పోలింగ్ కేంద్రాలలో ఆయా ఓటర్లను బదిలీ చేసి ఓటు హక్కును వినియోగించుకునెలా ఓటర్లను విలీనం చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లె డెనార్జనరావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెనుమల్ల కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.రఘుపతి, బిజెపి నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# చలి వాగులోకి సాగునీరు విడుదల చేయాలి



**- రైతులతో వర్ధన్నపేట ఎమ్మెల్యేను కలిసిన టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**

**టేకుమట్ల ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** చలివాగులోకి సాగునీరువిడుదల చేయాలని రైతులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసిన కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం ముచ్చర్లనాగారం చెరువు నుంచిసాగు నీటినిచలివాగులోకి విడుదల చేసి పట్ట పొలాలను రక్షించాలని నాయకులు,రైతులతో కలిసి విన్నవిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లా డుతూకాక తీయ కెనాల్ వాటర్ ని ముచ్చర్ల చెరువులోకి విడుదల చేసి ఇక్కడి నుంచి చలివాగులోకి విడుదల చేస్తానని హామీఇచ్చారు. వారం రోజుల్లో సాగునీటి సమస్యపరిష్కారం కానున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,పంజాల రవి,అబ్బుఅశోక్, మాడుగుల ప్రకాష్,చిట్ల సురేష్, రైతులు,కాంగ్రెస్ నేతలుపాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం ఆహారంతో ఆరోగ్యం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ఆరోగ్యమే మహాభాగ్యం ఆహారంతో ఆరోగ్యం అన్నారు. రెండు రోజులుగా మండలంలోని ఐకెపి కార్యాలయంలో వి. ఓ. ఏ,అధ్యక్షురాలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కమిటీ మెంబెర్స్ కు ఆరోగ్యం , పౌష్టిక ఆహారం మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో ఆహార,ఆరోగ్యం ,రక్తహీనత,ఆరోగ్యమే మహా భాగ్యం, ఆహారంతో ఆరోగ్యం, పిల్లల పోషణ, పరిసరాల పరిశుభ్రత ,వెయ్యి రోజుల ప్రాధాన్యత ,తల్లిపాలు ప్రాముఖ్యత, గర్భిణీ స్త్రీలు పాటించవలసిన నియమాలు వీటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో అడిషనల్ డి ఆర్ డి ఓ సుధీర్, ఏపిఎం దేవానంద్ రాజు, అధ్యక్షురాలు, అంగన్వాడి సూపర్ వెజర్స్,సీసీ.లు బాల సుందర్కర్ణాకర్ ,సదానందం,సతీష్,నాగమణి, మండల సమాఖ్య ఓబిలు అంబాల శోభ,రేవతి మండల సమాఖ్య సిబ్బంది , అని గ్రామాల వివో ఏ లు, హెల్త్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో ఇటీవల నిరుపేద రాలైన గాంధర్ల సమ్మక్క కు చెందిన గడ్డి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ నాగ రమేష్ గురువారం రోజునా వారింటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పి 25 కేజీల బియ్యం, మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి అదేగ్రామానికి చెందిన అనంతుల రవి మాతృమూర్తి అనంతుల వ-నమాల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందరు వారి కుటుం బాన్ని పరామర్శించారు . అదే గ్రామానికి చెందిన వలబోజు నరసింహ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల్ని కలసి దశదిన కర్మల నిమిత్తం 25 కేజీల బియ్యం 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిష నవీన్, మునిగెల మహేష్,మండల సంతోష్ గ్రామస్తులు యగ్గడి అర్జున్, పూసల నరసింహరావు, జాడి రాంబాబు,జీముడ నాగేష్, దుర్గం నరసింహ రావు, దీగొండ బాబు, పూజారి సతీష్, దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 'ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్' నుండి ఆర్థిక సహాయం




**ఆత్మకూరు, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ నుండి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బస్కె లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న కృష్ణ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మంగ రాజు,సముద్రాల రవి,అర్షం భిక్షపతి, మధు, గుడుకుంట్ల రమేష్, సునీల్, గోవిందు అఖిల్, రాజు, బస్కె మొగిలి మరియు మృతుని కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరి



**పర్వతగిరి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండల కేంద్రం జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో భారత కోకిల శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం రోజు న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఆంగ్లభాషా దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రపంచ పౌరుడిగా ఎదగాలంటే ఆంగ్లభాష నేర్చుకోవడం తప్పనిసరి అని అన్నారు. ఇప్పుడే ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఉద్బోధించారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయురాలు శాంతికిరణ్ మాట్లాడుతూ ఇంగ్లీష్ ఈస్ ద కీ ఆఫ్ వరల్డ్ నాలెడ్జ్ అని ఇంగ్లీష్ కమ్యూనికేషన్ వల్ల ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయులు వి పరుశు రాములు మరియు కే మౌనిక గార్లు విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, సాంగ్స్, స్కిట్స్, టి ఎల్ ఎం , మొదలగు అంశాలపై ఆంగ్ల భాషలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల రచ్చబండ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**వెంకటాపురం,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం జరగబోయే మున్నూరు కాపు సంఘం రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురువారం మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భద్రాచలం మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ధనపనేని వెంకటేశ్వర్లు పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సమగ్ర కుల ఘనణ సర్వేలో మున్నూరుకాపులను తక్కువ సంఖ్యలో చూపించారని అన్నారు. రాష్ట్ర జనాభాలో 18 శాతంగా ఉన్న మున్నూరుకాపులను ఈ సర్వేలో 13 శాతంగా చూపి రాజకీయ,ఆర్థిక,అసమానతలకు గురిజేసే విధంగా ఉందని, మున్నూరుకాపులను తొక్కే ప్రయత్నాలను తిప్పి కొట్టేలని అన్నారు. మరలా మున్నూరుకాపు సమగ్ర సర్వే నిర్వహించాలనే డిమాండ్ తో శ్రీ కొండా దేవయ్య పటేల్ ఆదేశానుసారం ఆదివారం రచ్చబండ కార్యక్రమం ఫిబ్రవరి 16న వెంకటాపురం మున్నూరుకాపు సభ్యుల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని మున్నూరుకాపు సభ్యులందరూ ఎక్కువ సంఖ్యలో హాజరై రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జక్కుల శ్యామ్,పట్టణ అధ్యక్షులు పడాల రమేష్,సీనియర్ నాయకులు కూసం సాంబం,పాసాని రమేష్,రంగయ్య నాయుడు,రాము,పూర్ణ,నరసింహా రావు,వెంకట్రావు,రవి, బజ్జూర్ల రాము,తాటి శ్రీను,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, ఫిబ్రవరి-13(ప్రజాజ్యోతి):**

హనుమకొండ సుబేదారీ అసుంత భవన్ లో 55వ డివిజన్ భీమారం కి చెందిన మంజల మౌనిక - కార్తీక్ ల వివాహ మహోత్సవం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం హనుమకొండ భీమారం ఎం.వి.ఆర్ గార్డెన్ నందు రిటైర్డ్ ఎస్.ఈ రవీందర్ కుమార్తె నిశ్చితార్థ కార్యక్రమం లో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీం-ర్వదించారు. ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.